


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

27 జూన్ 2025 పేజీలు : 08 శుక్రవారం


# అన్నదాత నిరీక్షణ

- ఋతుపవనాలు ముందే వచ్చినా.. మేఘాల దోబూచులాట..
- వాన చుక్క చిన్నచూపు.. చినుకురాలదు.. చేను తడవదు.. చింత తీరదు !
- రిజర్వాయర్లలో క్రమేపి తగ్గుతున్న నీటి నిల్వలు
- ప్రశ్నార్థకంగా మారుతున్న రెండవ పంటసాగు ఆందోళనలో రైతన్నలు

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :**

ప్రస్తుత సీజన్ నేపథ్యంలో రెండవ పంటను సాగు చేస్తున్న అన్నదాతలు వర్షం కోసం కోటి ఆశలతో నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ ఏడాది ఋతు పవనాలు ముందే వచ్చినప్పటికీ.. అనుకూలించని వాతావరణ పరిస్థితుల వల్ల మేఘాల దోబూచులాడుతూ అన్నదాతలను మరింత ఆశపెడుతున్నాయి. అడపాదడపా కురుస్తున్న తొలకరి వర్షాలు కూడా ఏదో ఒక ప్రాంతానికే పరిమితమవుతుండటంతో లక్షలాది రూపాయల పెట్టుబడులు వెచ్చించి వర్షాధార పంటలు సాగు చేస్తున్న రైతాంగాన్ని మరింత నిరాశకు గురి చేస్తుంది. వానచుక్క చిన్నచూపు చూస్తుందని, చినుకురాలదు.. పంట చేను తడవదు.. మనస్సులో చింత తీరదంటూ పలువురు అన్నదాతలు వాపోతున్నారు. దీనికితోడు జిల్లా వరప్రసాదినిగా ప్రాముఖ్యతను సంతరించుకున్న సోమశిల, శుద్ధిజలాలను అందించే అక్షయపాత్రగా పేరెన్నికగన్న కండలేరు రిజర్వాయర్లలో నీటి నిల్వలు క్రమేపి తగ్గుముఖం పడుతుంటడంతో ఆయా జలాశయాల పరీవాహక ప్రాంతాల్లో పంటలు సాగు చేస్తున్న రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఫలితంగా 77.988 టీఎంసీల సామర్థ్యం కలిగిన సోమశిల రిజర్వాయర్‌లో ప్రస్తుత నీటి నిల్వలు 34.080 టీఎంసీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సోమశిల కింద 3.64 లక్షల ఎకరాల లక్ష్యంలో భాగంగా 1.44 లక్షల ఎకరాలు సోమశిల రిజర్వాయర్ పరిధిలోనూ.. మరో 2.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఇరిగేషన్ పరిధిలోకి వస్తాయి. అదేవిధంగా 68 టీఎంసీల సామర్థ్యం కలిగిన కండలేరు డ్యామ్ నీటి నిల్వలు 34.433 టీఎంసీలకు తగ్గాయి. ఈ పరిస్థితుల్లో కండలేరు జలాశయం కింద 1.60 లక్షల -మిగతా 2లో

## లోక్‌సభ స్పీకర్‌ను కలిసిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో స్పీకర్ కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. స్పీకర్ ఓం బిర్లాని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి ఆయనకు శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై స్పీకర్‌తో మాట్లాడారు.

## జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ భేటీ

### కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను పరిష్కరించాలని వినతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ సమస్యలే పరిష్కారంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి.. జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. గురువారం కలెక్టరేట్‌కు వెళ్లిన ఆమె.. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికుల బకాయిలు చెల్లింపుపై కలెక్టర్‌తో చర్చించారు. కోవూరు నియోజకవర్గంలోని వివిధ పెండింగ్ సమస్యలను ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నియోజక వర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను ఆమె కలెక్టర్‌తో చర్చించారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జట్టి రాజగోపాల్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఏకొల్లు పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



### అంతర్జాతీయ ప్రమాణాలతో

# వీఆర్‌సీ పాఠశాల సిద్ధం

- వీఆర్‌సీ పాఠశాలను ప్రారంభించునున్న నారా లోకేష్
- రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో కలిసి పరిశీలించిన కుమార్తె షరీణి
- దేశంలోనే నెల్లూరు స్కూల్‌ను మోడల్‌గా నిలబెట్టడమే లక్ష్యం
- వీఆర్‌సీ పాఠశాలకు 5 వేల మంది దరఖాస్తులు
- 1050 మందికి నిరుపేదలకు మాత్రమే అవకాశం కల్పించినట్టు వెల్లడించిన మంత్రి
- శరవేగంగా పనులు పూర్తి చేసిన ఎన్‌సీసీ సిబ్బందిని అభినందించిన మంత్రి నారాయణ
- వీఆర్‌సీ ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించిన మంత్రి

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమవుతున్న వీఆర్సీ పాఠశాలను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ.. కుమార్తె షరిణితో కలిసి గురువారం పరిశీలించారు. సర్వాంగ సుందరంగా వీఆర్ హైస్కూల్ ప్రారంభానికి సిద్ధమైంది. క్రీడా మైదానం ఎంతో ఆకర్షణీయంగా ఉందని.. డిజిటల్ విద్యను అందించేందుకు.. గదులు ల్యాబ్‌లు.. మ్యూజిక్, డాన్స్ రూములు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో -మిగతా 2లో

# ముగిసిన పోలీస్ కస్టడీ

### మళ్లీ సెంట్రల్ జైలుకు కాకాణి






**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :**

కోర్టు ఉత్తర్వుల ప్రకారం రెండు రోజుల పోలీసు కస్టడీ విచారణ ముగియడంతో కాకాణి గోవర్ధన్ రెడ్డిని గురువారం సాయంత్రం పోలీసులు కోర్టులో హాజరు పరిచి న్యాయమూర్తి శారదా రెడ్డి ఆదేశాలతో సెంట్రల్ జైలుకు తరలించారు. కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్లో గురువారం ఉదయం 8 గంటల నుంచి కాకాని గోవర్ధన్ రెడ్డిని 20 ప్రశ్నలతో పోలీసులు విచారించారు. బాపట్ల -మిగతా 2లో

# విద్యాహక్కు చట్టం.. ప్రైవేటు విద్యాసంస్థలకు చుట్టం

- సీట్లు వచ్చినా.. ప్రవేశాలు అందని ద్రాక్షేనా !
- స్కూళ్ల చుట్టూ తల్లిదండ్రుల ప్రదక్షణలు అన్యాయం
- అడుగడుగునా నిర్లక్ష్యపు ధోరణి.. పొంతనలేని సమాధానాలు
- సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే ఉన్నతాశయ లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టాన్ని స్వప్రయోజనాలే లక్ష్యంగా ఎంచుకున్న కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు చుట్టంగా మార్చుకున్నాయని, సదరు యాజమాన్యాలు అనుసరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణి వల్ల లక్షలాది మంది పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నకొన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు అనుసరిస్తున్న ధన దాహపు చర్యల వల్ల విద్యాహక్కు చట్టం అమలులో నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తుండటం బాధాకరమన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో సీటు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రవేశాల కోసం స్కూళ్ల యాజమాన్యాల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సిన దురదృష్టకర పరిస్థితులు ఎదురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఆవేదనను ఏమాత్రం పట్టించుకోని పలు ప్రైవేట్ యాజమాన్యాలు, ఈరోజు.. రేపు చేర్చుకుంటాం అంటూ పొంతనలేని సమాధానాలతో దాటవేస్తుండటం అన్యాయమన్నారు. 2009-10 విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లు బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం కేటాయించబడుతాయని తెలిపారు. ఇదే క్రమంలో 2025 ఏప్రిల్ 15 విద్యాహక్కుల చట్టంలో భాగంగా ప్రత్యేక అర్హతలు కలిగిన విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ఆయా ప్రైవేటు యాజమాన్యాల కింద పని చేసే విద్యాసంస్థలు 25 శాతం సీట్లను ఉచితంగా ప్రవేశాలు కల్పించాలనే నిబంధనతో 2025 ఏప్రిల్ 26న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అయితే ఉచితంగా సీట్లు కేటాయించి విద్యను అందించే పరిస్థితుల్లో లేమని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు తేల్చి చెప్పడంతో, దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర నిరాశకు గురికావాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ చూపి విద్యాహక్కు చట్టం అమలులో ప్రైవేటు విద్యాసంస్థలు అనుసరిస్తున్న నిర్లక్ష్యపు వైఖరిపై దృష్టిసారించి, అర్హులైన పేద విద్యార్థులకు చక్కగా చదువుకునే అవకాశం కల్పించాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన పోలీస్ కస్టడీ



(మొదటి పేజీ తరువాయి)

డీఎస్పీ, సిట్ అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పలు ప్రశ్నలు సంధిస్తూ.. పోలీసులు విచారణ జరిపారు. ఈ విచారణలో మధ్యవర్తులుగా వెంకటాచలం మండలం ఇడిమేపల్లి గ్రామానికి చెందిన దేవరపాటి నాగేంద్రబాబు, వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామానికి చెందిన ఆవుల పరంధామయ్య, కాకాణి గోవర్ధన్ రెడ్డి తరఫు న్యాయవాది సమక్షంలో కాకాణి గోవర్ధన్ రెడ్డిని విచారణ జరిపారు. కాగా వెంకటాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వేపల్లి రిజర్వాయర్లలో అక్రమంగా మట్టిని తరలించారన్న ఆరోపణలపై నమోదైన కేసులో రెండవ నిందితుడుగా ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని కోర్టు ఉత్తర్వులు ప్రకారం పోలీసు కస్టడీలో రెండు రోజులపాటు విచా రణ జరిపి జైలుకు తరలించారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో వీఆర్‌సీ పాఠశాల సిద్ధం





(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలను పరిశీలించిన మంత్రి ముందుగా వీఆర్సీ పాఠశాలలో ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులకు బోధన అంశాలు పిల్లల సంరక్షణపై వారికి దిశా నిర్దేశం చేశారు. వీఆర్‌సీ ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. అనంతరం రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌సీసీ సిబ్బంది, కార్పొరేషన్ అధికారులు వీఆర్‌సీని అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. పనులను శరవేగంగా నిర్వహించినందుకు ఎన్‌సీసీ సిబ్బందిని మంత్రి అభినందించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమవుతున్న వీఆర్‌సీని విస్తృత ప్రచారం చేసిన మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అడ్మిషన్స్ కోసం 5 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, అయితే వాటిలో 1050 మంది నిరుపేదలైన వారికే అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. వీఆర్‌సీ తరహాలోనే సిటీలో మరో 11 హైస్కూల్ పాఠశాలలను ఏడాదిలోపు సిద్ధం చేస్తామని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో మిగిలిన స్కూల్స్‌ని కూడా ఆధునికరిస్తామని, భారతదేశంలోనే నెల్లూరు స్కూల్స్‌ను మోడల్‌గా నిలబెట్టడమే లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి ఘంటాపదంగా తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు క్లాసులు ప్రారంభిస్తామని, బుధవారం ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు క్లాసులు ప్రారంభమవుతాయని, అదేవిధంగా గురువారం నర్సరీ తరగతులు నిర్వహిస్తామని, 6 తేదీ విద్యాశాఖ మంత్రి హైస్కూల్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కార్పొరేషన్ కమీషనర్ నందన్, వీఆర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్రావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మం గుప్తా, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, 45వ డివిజన్ కో క్లస్టర్ డాక్టర్ పోకల రవి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాత నిరీక్షణ !



(మొదటి పేజీ తరువాయి)

ఎకరాల ఆయకట్టు పంటల సాగు ప్రశార్థకంగా మారిందనే భావన కౌలు, చిన్నకారు, సన్నకారు రైతులను వెంటాడుతున్నట్లు తెలుస్తోంది. ఐఏబీ తీర్మానం ప్రకారం రెండవ పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌తో కసరత్తు చేస్తున్నప్పటికీ వర్షపు చుక్క ఆశాజనకంగా లేకపోవడంతో అన్నదాతలు ఒకింత ఆందోళనకు గురికావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా.. పలు ప్రాంతాల్లో మోటారు బోర్ల కింద పంటలు సాగు చేస్తున్న రైతాంగానికి అడుగడుగునా చోటు చేసుకుంటున్న అప్రకటిత కరెంట్ కోతలు చుక్కలు చూపిస్తున్నాయి. నిర్దేశిత రోజు వారి షెడ్యూల్లో గంటల తరబడి విద్యుత్ సరఫరా రావడం.. పోవడం జరుగుతుండటంతో కరెంట్ కోసం రైతులు పడిగాపులు కాయాల్సిన దయనీయ పరిస్థితులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. సకాలంలో వర్షాలు కురిసి సంవృద్ధిగా పంటలు పండకపోతే పెట్టుబడుల నిమిత్తం చేసిన అప్పుల భారంతో తాము కుదేలవడం ఖాయమన్న ఆందోళనలు పలువురు అన్నదాతల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

# వీపీఆర్ వికాస్‌తో యువతకు ప్రోత్సాహం

- కొడవలూరు మండల యువతకు క్రీడా కిట్ల పంపిణీ
- యువత చైతన్యవంతం అవడానికి వీపీఆర్ వికాస్ సహకారం
- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ వికాస్ కార్యక్రమం కింద కొడవలూరు మండల యువతకు క్రీడా కిట్లు అందజేసినట్లు ఆమె చెప్పారు. గురువారం నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో కొడవలూరు మండల యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లను ఆమె అందజేశారు. 30 మంది యువతకు క్రికెట్ కిట్లు, 35 మందికి వాలీబాల్ కిట్లను స్థానిక నాయకుల చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. యువత చైతన్యవంతులు అయితే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. క్రీడల్లో రాణిస్తూ అటు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. కార్యక్రమంలో కొడవలూరు మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మత్తుపదార్థాలు యువత భవిష్యత్తుకు శత్రువు

**మత్తుకి బానిసలుగా మారకండి..**
**మత్తుకు గుడ్‌బై చెప్పండి..**




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల విద్యార్థుల ద్వారా ప్రపంచమత్తు పదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పీ హైస్కూల్, ప్రధాన ఉపాధ్యాయులు ద్వారా, పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైదాపురం పోలీస్ స్టేషన్ సమీపంలోని జడ్పీ హైస్కూల్ అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సైదాపురం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులులి మాట్లాడుతూ.. 'గంజాయి, హెరాయిన్, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు నేటి యువతను భవిష్యత్తు లేని గోదారిలోకి నెట్టేస్తున్నాయి. మత్తుకి బానిసలుగా మారక, ఆ మార్గంలో అడుగుపెట్టకూడదు. విద్యాసంస్థల స్థాయిలోనే దీని పై అవగాహన పెంచి, సమాజాన్ని మత్తు మహమ్మారి నుండి కాపాడాల్సిన అవసరం ఉంది' అన్నారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణా నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా ప్రభావితులను మళ్ళీ సాధారణ జీవితానికి తీసుకురావడం జరుగుతోందన్నారు. మత్తుకి బానిసలైన వారు స్వయంగా యువత ముందుకు వచ్చి తమ అనుభవాలు పంచుకుంటే, వాటి బారిన యువత పడకుండా ఉండే అవకాశం ఉందని అన్నారు. గంజాయి, డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు, నిఘా బృందాలు ప్రత్యేకంగా పని చేస్తున్నట్లు వివరించారు. జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు 'డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఒత్తిడి, అనారోగ్యం, కుటుంబ సంబంధాల విభజన వంటి అనర్థాలు గురించి విద్యార్థుల దశలోనే అవగాహన కలగాలి. 'ఒక తీపి నిమిషం కోసం జీవితం అంతా తలకిందులవుతుంది' అనే విషయం ప్రతి యువకుడు గుర్తించాలి' అని అన్నారు. ఇలాంటి మత్తు పదార్థాల విక్రయదారులు, వినియోగదారులపై పోలీస్ శాఖలు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గంజాయి సరఫరాను నియంత్రించేందుకు పోలీస్ బృందం ముందడుగులో ఉంటుందని ఈ కార్యక్రమం జడ్పీ హైస్కూల్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్స్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందిని జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యాపకులు తెలిపారు.

# ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ నిర్మాణాలలో నూతన విధానాన్ని అమలు చేయాలి




**అధికారులకు విజ్ఞప్తి చేసిన బీజేపీ నేత మిడతల రమేష్**

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ నిర్మాణాలలో నూతన విధానాన్ని అమలు చేయాలనీ బిజెపి నేత మిడతల రమేష్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో హౌసింగ్ కార్పొరేషన్ సిజిఎం చీఫ్ ఇంజనీర్‌లను కలిసి పేదల పక్కా గృహాలలో అన్ని కులాలలో పేదవారే ఉన్నందున అందరికీ ఆర్థిక సహాయం అందించాలి. గత ప్రభుత్వం గృహ నిర్మాణాలలో శాస్త్రీయ విధానాన్ని అనుసరించలేదు. లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేల కూటమి ప్రభుత్వం నూతన పాలసీని తీసుకు రావాలి. నిర్మాణాలలో నాణ్యతలో జవాబుదారీ తనం ఉండేలా అగ్రిమెంట్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. గత పాలకుల అవినీతి బాధ్యత రాహిత్యానికి పేదలందరికీ పక్కా ఇల్లు పథకం పక్కదోవ పట్టిందని బిజెపి నేతలు అధికారులకు వివరించారు. అసంపూర్ణమైన గృహాలకు ఫైనల్ బిల్లులు చెల్లించడంతో రాష్ట్రంలో మూడు లక్షల బీసీ ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు కూటమి ప్రభుత్వ ఇచ్చే అదనపూ ఆర్థిక సహాయాన్ని కోల్పోయారు. గత ప్రభుత్వం వలన నష్టపోయిన బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రత్యేక మార్గదర్శక నియమాలు రూపొందించాలి. పేదలందరికీ పక్కా ఇల్లు నిర్మాణాలలో ఓసి కులాల వారు కూడా ఉన్నారు. పేదలకు పక్కా ఇల్లు లో ఇతర కులాల వారిలాగే. పేదరికం ప్రా మానికంగా తీసుకొని అందరికీ ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి. గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలనీ అధికారూలను కోరారు. ఆదినారాయణ సృజన నీలి శెట్టి లక్ష్మణరావులు అధికారులు కలిసిన వారిలో ఉన్నారు.

# కొత్తూరు వశిష్ట కాలేజీలో సెమినార్ నిర్వహణ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** గురువారం కొత్తూరు వశిష్ఠ కాలేజ్‌లో సెమినర్ నిర్వహించారు. భారతదేశంలో స్వతంత్ర సమర యోధులు ప్రాణ త్యాగాలు చేసి సాధించిన స్వతంత్రాన్ని అపహాస్యం చేస్తూఇందిరా గాంధీ అధికార దాహంతో ఈ దేశంలో ఎమర్జెన్సీ విధించారు. ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా ఆనాడు దేశం ఎదురుకున్న పరిస్థితులు భవిష్యత్తులో జరగకుండా చూడవలసిన బాధ్యత పౌరులుగా మనందరిమీద వుందని అన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మాణం చేశారు. లక్షలాదిమంది అరెస్ట్ అయి జైలు కి వెళ్లారు. ఇందుకూరుపేట నుంచి ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ అనేక మంది అరెస్ట్ అయ్యారు. వారిని ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది.

**అరెస్ట్ అయిన వారు :** దువ్వూరు రాధాకృష్ణారెడ్డి మైపాడు మాజీ ఇందుకూరుపేట సమితి అధ్యక్షులు మాజీ ఇందుకూరుపేట మండల అధ్యక్షులు గూడూరు ప్రభాకర్ రెడ్డి-కొమరిక, మాజీ సర్పంచ్ కొమరిక లేబూరు పరమేశ్వర్ రెడ్డి కోడూరుపాడు మాజీ కార్పొరేటర్, మాజీ సర్పంచ్ బండి రమణారెడ్డి, మైపాడు ఆర్ఎస్ఎస్ కార్యకర్త కర్తనాగరాజపల్లి సుధాకర్, మైపాడు ఆర్ఎస్ఎస్ కార్యకర్త కొల్లగట్ల భాస్కర్ రెడ్డి, కొమరిక ఆర్ఎస్ఎస్ కార్యకర్త ఈ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగింది. దువ్వూరు రాధాకృష్ణారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమర్జెన్సీ గురించి చెపుతూ మీరు తల్లి తండ్రి గురువులను, దేశ ఆర్మీని గౌరవించిన వారు అందరూ దేశ భక్తులు అవుతారని తెలియజేశారు. అదేవిధంగా మాతృబాష అయినటువంటి తెలుగును వదలకుండా జాతీయ బాషలు అయినటువంటి హిందీ, సంస్కృతం బాషలను నేర్చుకొని ఉత్తమ పౌరులుగా కావాల్సిందిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పి.సురేంద్రరెడ్డి, మారుబోయిన శ్రీనివాసులు, మండల బీజేపీ ఇన్‌చార్జ్ భాస్కర్ గౌడ, కాలేజ్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, గాంధీ, ప్రసాద్, శివప్రసాద్, లలిత, శ్రీనివాసులు, శరత్, మహేష్, వెంకట్రావు, భాస్కర్, పరందామయ్య, వెంకటశేషయ్య, విద్యార్థులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## చీదెళ్ల కిషన్ ఆధ్వర్యంలో పర్వతరెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదేళ్ళ కిషన్ గారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై లివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. అనంతరం 500 మందికి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నదానం చేశారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉంటూ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని స్థానిక ప్రజలు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 46కార్పొరేటర్ వేలూరు మహేష్, 44వ డివిజన్ కార్పొరేటర్ నీలి రాఘవ, వంశీ, శ్రీకాంత్ నాగార్జున, హంసా రెడ్డి, పవన్, జగన్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసరాలదిబ్బ గిరిజన కాలనీ సందర్శన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తాళ్లపూడి గ్రామ పంచాయతీ బసరాలదిబ్బ గిరిజన కాలనీ ప్రాంతాన్ని జిల్లా ఏపీసీ వెంకటసుబ్బయ్య ఏఎంఓ సుధీర్ బాబు, ఐటిడిఎ నోడల్ ఆఫీసర్ శాంతా కుమారిల ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు తాళ్లపూడి పంచాయతీలోని బసరాలదిబ్బ కాలనీ ప్రాంతాన్ని సందర్శించారు. బసరాలదిబ్బ కాలనీలో బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి తెలుసుకొని వెళ్లే విధంగా చూడాలని అధికారులు విద్య శాఖకు సూచించారు. రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆరో తరగతి పిల్లలను ఇందుకూరుపేట వసతి గృహంలో చేర్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఆర్టీసీ డీఎంగా శివకుమార్‌యాదవ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఆర్టీసీ డిపోమేనేజర్‌గా ఎం.శివకుమార్‌యాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డి.ఎంగా పనిచేస్తున్న కరిమున్నీసాబేగమ్ కొంతకాలంగా సెలవులో ఉండగా అసిస్టెంట్ మేనేజర్ రాజ్‌కుమార్ ఇన్‌చార్జ్ డి.ఎంగా వ్యవహరించారు. తాజాగా కరిమున్నీసా బేగమ్‌ను నెల్లూరు-2 డిపోకు బదిలీచేసిన ఉన్నతాధికారులు అక్కడనుండి శివకుమార్‌యాదవ్‌ను ఆత్మకూరు డి.ఎంగా నియమించారు. దాంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, కార్మికసంఘాల నాయకులు తదితరులు ఆయనను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజ్‌కుమార్, కార్యాలయ సూపర్నెంట్ భారతి, కార్యాలయ సిబ్బంది ఎన్‌వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి జన్మదిన వేడుకలు





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో వేల మంది కార్యకర్తల మధ్య పండుగలా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగాంగా వేలాది మంది కార్యకర్తల నడుమ విజయోత్సవ సభలా సాగిన చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా స్థానిక సాయి బాబా మందిరంలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిటీ కార్యాలయంలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సర్వమత ప్రార్థనల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నడుమ కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువతను ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ గారి అభినందించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆశేష జన వాహిని మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గతంలో రెడ్‌క్రాస్ చైర్మన్‌గా పనిచేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సేవలందిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జిగా పని చేస్తున్న ఏ పదవిలో ఉన్న బాధ్యతగా పనిచేసి ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కార్యకర్తలు, రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసి.. నెల్లూరు జిల్లాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అడ్డగా మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

- కూంబింగ్లు.. గాలింపు చర్యలు ముమ్మరం
- ఠాణాలు, రహస్యమార్గాల్లో పటిష్టమైన నిఘా చర్యలు
- నెల్లూరు రేంజ్ అటవీ క్షేత్రస్థాయి అధికారి ఎస్.మాల్యాద్రి




**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా ఆదేశానుసారం ప్రకృతి ప్రసాదించిన అరుదైన ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా చర్యలతో సెక్షన్లు, బీట్ల వారిగా అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు నెల్లూరు రేంజ్ అటవీ టెరిటోరియల్ విభాగం అధికారి ఎస్ మాల్యాద్రి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఎర్రచందనం అక్రమరవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ హెడ్‌ఎల్ సుబ్బరాయుడు నేతృత్వంలో రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ అద్యక్షతన, డిఎస్పీ జి.బాలిరెడ్డి మార్గదర్శక నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్కంట్రోల్ ఆరి కృపానందంకు చెందిన ఆర్ఎస్ఐ రాఘవేంద్ర టీమ్ కలిసి నెల్లూరు జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా ఆదేశానుసారం నెల్లూరు అటవీ టెరిటోరియల్ రేంజ్ క్షేత్రస్థాయి అధికారినైన తాను సహచర అధికారులు, సిబ్బందితో కలిసి కూంబింగ్లు, గాలింపు చర్యలతో జల్లెడ పడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఎర్రచందనం ఆధారిత ప్రాంతాల్లోని అటవీతనిఖీ కేంద్రాలు (ఠాణాలు), డంప్ చేసే ప్రదేశాలు, రహస్యమార్గాల్లో పటిష్టమైన నిఘా చర్యలతో దాడులకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా జీవవైవిధ్య పరిరక్షణలో అత్యంత కీలకమైన అటవీశాఖ పర్యవేక్షణలో అడవి జంతువుల సంరక్షణకు ప్రత్యేక యాక్షన్‌ప్లాన్ రూపొందించడం జరిగిందని, అభయారణ్యాల్లో స్వేచ్ఛగా సంచిరించే వన్యజాతుల మనుగడకు విఘాతం కలిగించే యత్నాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో పాతముద్దాయిలు తిరిగి ఎర్రచందనం స్మగ్లింగ్ కలాపాలకు పూనుకుంటున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. ఒక్క ఎర్రచందనం చెట్టు నేలకూలడంగానీ, దుంగలు జిల్లా సరిహద్దులు దాటించే ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నామని. స్మగ్లర్ల ఆటలు కట్టిందుకు అన్ని రకాలుగా యాక్షన్ ప్లాన్ కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల మార్గదర్శక ఆదేశాలు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది సమన్వయంతో ఎర్రచందనం అక్రమరవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు.

# మాదకద్రవ్యాలపై విద్యార్థులు అవగాహన : ఎస్ఐ వీరేంద్రబాబు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండల కేంద్రంలో గురువారం, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదగ్గర వ్యాలే వ్యతిరేక దినోత్సవాన్ని (జూన్ 26) పురస్కరించుకొని, తోటపల్లి గూడూరు జూనియర్ కళాశాలలో, ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే మాదక ద్రవ్యాల వినియోగ వాడకంపై నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు ఎస్ఐ వీరేంద్రబాబు మాట్లాడుతూ.. గంజాయి ఇతర మాదకద్రవ్యాలు పట్టణ ప్రాంతాల నుంచి గ్రామ ప్రాంతాలకు వ్యాపించాయని, ప్రధానంగా యువత వీటికి బానిసలై దుర్వ్యసనాలకు పాల్పడుతూ.. అసాంఘిక చర్యలకు కారణమవుతున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా విద్యార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును కాపాడుకోవాలని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ కృష్ణ ప్రసాద్, అధ్యాపకులు ఎం.శ్రీనివాసులు, పి.శ్రీధర్, నిరంజన్, విజయ బాలాజీ, పోలీస్ సిబ్బంది కళాశాల విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

## అందరూ చదవాలి.. ఉన్నతస్థాయికి ఎదగాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** చిన్నారులందరూ పాఠశాలల్లో చేరాలి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్ర టిడిపి నాయకుడు, సర్వేపల్లి పరిశీలకుడు దావా పెంచలరావు కోరారు. గురువారం మండలంలోని కరటంపాడు గిరిజన కాలనీలో ఇంటింటా పర్యటించి బడిఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేరేలా నమోదుచేయించారు. సర్పంచ్ పూనుగుంట రేవతి, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దావా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా బోధన, మధ్యాహ్నభోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫారందుస్తులు లభిస్తాయని, తల్లికివందనం నగదు కూడా లభిస్తుందని, అందరూ బడులలో చేరేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకుడు రఘురామయ్య, వడ్డెరసంఘ నాయకుడు చల్లా మాల్యాద్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జూగుంట కొండయ్య, సహోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. ఆధార్‌కార్డులు లేని వారికి నమోదుకోసం తాను సహకరిస్తానని పెంచలరావు హామీ ఇచ్చారు.

## డీసీ పల్లిలో అంగన్వాడి సెక్టార్ మహాసభ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని డిసిపల్లిలో అంగనవాడి సెక్టార్ మహాసభ గురువారం సీఐటీయూ మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, ఐద్వా మహిళా సంఘం నాయకులు గౌరవరం శామలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. సీఐటీయూ పోరాటం వలన అనేక సమస్యలు పరిష్కారం చేసుకోగలిగామని మినీ అంగనివాడీలను మెయిన్ అంగన్వాడిలుగా చేసుకోగలిగామని అన్నారు. అంగన్వాడిలకు కనీస వేతనం 26 వేలు రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడిలకు పెద్ద టాపులు ఇవ్వాలని, పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, మంచి బియ్యం ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన కమిటి ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షురాలుగా వై.వసుంధరా, అధ్యక్షులు బి.సుజాత, కార్యదర్శిగా ఏం.అరుణ, రెండవ లీడర్ వై.సుజాత, మూడవ లీడర్ శ్రీలత, మినీగా, ఎన్ శాంతి, అయాగా వై.అనంత కుమారిగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సూపర్ వైజర్ నారాయణమ్మ సమక్షంలో అంగన్వాడి టీచర్ శాంతకుమారి బర్త్డే సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపు కున్నారు.

## మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని దుగరాజపట్నం మెరైన్ సీఐ వెంకటేశ్వర రెడ్డి తెలియజేశారు. గురువారం కృష్ణపట్నం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని మెరైన్ పోలీసులు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు ఈ అంశం పైన అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ చేసినారు. తదుపరి సీఐ మాట్లాడారు. చదువుకునే దశలోనే మాదక ద్రవ్యాలు పట్ల విషయ జ్ఞానం కలిగి ఉండాలని సిఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్సై అంజిరెడ్డి, హెడ్మాస్టర్ సరళ తదితరులు పాల్గొన్నారు.

# విజన్-2047లో అందరూ భాగస్వాములు కావాలి

- సోలార్ విద్యుత్ వాడకంతో బహుళ ప్రయోజనాలు
- ఊహించని రీతిలో విద్యుత్, బిల్లు ఆదా..
- రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆడేపూడి సోమ శేఖర్ రెడ్డి



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** భావితరాల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన విజన్-2047 లక్ష్యసాధనలో అందరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని నెల్లూరు రూరల్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆడె పూడి సోమ శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా పర్యవేక్షక ఇంజనీరు విజయన్ ఆదేశాల మేరకు గురువారం ఆయన మేజర్‌న్యూస్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సూర్యగర్ ముప్తి బిజిలీ యోజన పథకం కింద అందిస్తున్న సోలార్ విద్యుత్ వాడకాన్ని అధికారులు, సిబ్బంది తోపాటు సొంత ఇళ్లు కలిగిన ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 1 కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్ను ఏర్పాటు చేసుకునె ందుకు రూ.70వేల నుంచి రూ.80వేల వరకు, అలాగే 2కిలో వాట్లకు రూ.1,30,00 నుంచి రూ.1,40,000 వరకు, మూడు కిలోవాట్లకు రూ.2,10,000 నుంచి రూ 2,20,000 వరకు ఖర్చవుతుందన్నారు. తాను ఎంచుకున్న కిలో వాట్ సామర్థ్యం తాలూకు నగదు చెల్లించిన వినియోగ దారుడు ప్రతినెలా మీటర్ చార్జీలు మాత్రమే చెల్లించు కోవాల్సి ఉంటుందని, అదనంగా ఒక్కరూపాయి కూడా సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. సాధారణ విద్యుత్ వాడకంలో 100 యూనిట్లు వినియోగించిన వారికి రూ.1000 బిల్లు వస్తుందని, అదే 1 కిలోవాట్ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్నట్లయితే 120 యూనిట్లు ఉత్పత్తి అదుతుందని, ఈప్రకారం 100 యూనిట్లు పోను మిగిలిన 20యూనిట్లు వినియోగ దారుడే విద్యుత్ శాఖకు అమ్ముకోవచ్చని, నెలసరి బిల్లు కేవలం రూ.330 మాత్రమే వస్తుందన్నారు. ఏడాదికి రూ.9వేలు ఆదా అవుతుందన్నారు. అదేవిధంగా 200 యూనిట్లు వినియోగించిన వారికి రూ.2000 నెలసరి బిల్లు వస్తుందని, అదే 2 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్నట్లయితే 240యూనిట్లు ఉత్పత్తి అదుతుందని, ఈప్రకారం 200యూనిట్లు పోను మిగిలిన 40యూనిట్లు వినియోగదారుడే విద్యుత్శాఖకు అమ్ముకొా వచ్చని, నెలసరి బిల్లు కేవలం రూ.340 మాత్రమే వస్తుందన్నారు. ఈ ప్రకారం ఏడాదికి రూ.21వేలు ఆదా అవుతుందన్నారు. 300 యూనిట్లు వినియోగించిన వారికి రూ.3000 నెలసరి బిల్లు వస్తుందని. అదే 3 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్నట్లయితే 360 యూనిట్లు ఉత్పత్తి నియోగించిన వారికి రూ.3వేలు నెలసరి బిల్లు వస్తుందని, అదే 3కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్నట్లయితే 360యూనిట్లు ఉత్పత్తి అవుతుందని, ఈప్రకారం 300యూనిట్లు పోను మిగిలిన 60యూనిట్లు వినియోగదారుడే విద్యుత్శాఖకు అమ్ముకోవచ్చని, నెలసరి బిల్లు కేవలం రూ.320 మాత్రమే వస్తుందన్నారు. ఈ ప్రకారం ఏడాదికి రూ.33వేలు ఆదా అవుతుందన్నారు. మీటర్ డబ్బులు చెల్లించిన సోలార్ విద్యుత్ వినియోగదారుడు బ్యాంకు ద్వారా సబ్సిడీ ఋణాన్ని పొందేందుకు దరఖాస్తు చేసుకున్న 30రోజుల లోపు నగదును బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన 'సోలార్ విద్యుత్ను ఉపయోగిద్దాం.. విజన్-2047లో భాగస్వాములవుదాం' అన్న నినాదం అధికారులు, సిబ్బంది తోపాటు సొంత ఇళ్లు కలిగిన ప్రతి వినియోగదారునికీ ఆచరణీయం కావాలని, సూర్యఘర్ పథకం అమలుపై ప్రజలకు అవగాహన పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని రవిద్యుత్ ఉత్పత్తి పథకాన్ని మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. ఇదేక్రమంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఎదురవుతున్న ప్రాంతాలను గుర్తించిన వెంటనే వోల్టేజి స్థిరీకరణకు అవసరమైన ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని, నిత్యం క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. వినియోగదారులకు సకాలంలో నాణ్యమైన సేవలందించడమే సంస్థ ధ్యేయమని గుర్తు చెసిన ఆయన, విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పనిచేయడం రూరల్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు భాధ్యతగా భావించాలని, మెరుగైన విద్యుత్ సేవలందించడంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.

## విచ్ఛక్షణ కోల్పోతున్న యువత.. మత్తులో నేరప్రవృత్తికి బానిస

### హెూమియోపతి వైద్య నిపుణులు కరుణాకర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నేటి సమాజంలో యువత పోకడ వింతగా వుంటుంది. ఏంతో సాధించాల్సిన వయసులో అన్ని వదిలి మత్తులో తూలుతుంది. చిన్నపాటి ఒత్తిడిని కూడ తట్టు కోలేక బలవన్మరణానికి పాలుపడుతున్న యువ తను చూస్తొంటె ఈ సమాజం ఏటు వెలు తుందో అర్థమౌట్లేదు. ఇది ఇలానె కోనసాగితె మనిషి మనుగడ కష్టమె అవుతుంది. దీన్ని సరి దిద్దాల్సిన బాధ్యత అందరిమీద ఉందని ఇనమ డుగు ప్రభుత్వ హెూమియోపతి వైద్యులు డా కరుణాకరు తెలిపారు. చిన్నవయసులోనె మత్తు పదార్థాలకు అలవాటుపడి నియంత్రణ కోల్పోయి. దానికి బానిసలై విచక్షణ కోల్పోయి పెద్ద, చిన్నా అనే తెడా లెకుండా మంచి చెడులను విశ్లషణ లేక నేర ప్రవృత్తిని అల వాటు చెసుకుంటు అదె హెూదాల అనుకుంటు చిన్న చిన్న కారణాలకే రక్త సంబంధాలను మరచి, వయోతారతమ్యము లేకుండా మను షుల ప్రాణాలను తీస్తున్నారు. జీవితాన్ని జైలుపాలు చెసుకుంటున్నారు. లేదా తామె ఆత్మ హత్యలకు పాలుపడుతున్నారు. పాశ్చాత్య సంస్కృతికి అలవర్చుకుంటు బాధ్యతలను గాలి కోదలి కష్టపడకుండా విలాసవంతమైన జీవితాలకోసం లేదా తనవారి దగ్గర గోప్పగా ఉండాలనె ఆశతొనె మాదకద్రవ్యాలకు బానిస అవ్వడం వాటి అమ్మకాలను అలవాటు చెసుకోవడం, ప్రోత్సహించడం జరుగుతుంది. ఇటువంటి వాటిని ఆదిలోనె గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకున్నా మనిషిని, సమాజాన్ని కాపాడుకోవచ్చును కారణాలు పెద్దల పర్యవెక్షణ లేకపొవడం, ప్రేమాభిమానాలకు దూరంగా ఉండడం, అతిప్రేమ, సినిమా, సీరియల్ యూటుబ్ ప్రభావాలు, విలాసవంతమైన జీవితాన్ని కోరుకోవడం, ప్రేమలు, అక్రమ సంబంధాలు, రాజకీయ ప్రేరిపిత చర్యలు, పాశ్చాత్య సంస్కృతి ఇలా కారణాలు ఎన్నో.. ఇది కూడా ఒక రకమైన మానసిక వ్యాధి అని దీనికి ఆదిలోనె గుర్తించి డిఅడిక్షన్ చికిత్స ఇప్పిస్తూ తగు జాగ్రత్తలు తీసుకునన్నా ఏన్నో సమాజిక రుగ్మతలను తగ్గించవచ్చునని దీనికి హెూమియోపతిలో కుడా మంచి మందులు ఉన్నాయని డా కరుణాకర్ తెలిపారు. మనిషి లక్షణాలను బట్టి వాడె మత్తుమందుల ఆధారంగా హెూమియోమందులను సూచిస్తారని కోద్దిరోజులపాటు వాడితె మానసిక నిలకడ ఏర్పడి నేర ప్రవృత్తి తగ్గి మనిషిగా సమాజంలో నిలబడే అవకసాలున్నాయని తెలిపారు.

## మెగాజాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ మరియు సోమిరెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గ యువత కోసం కాకుటూరు వద్దనున్న విక్రమసింహపురి యూనివర్సిటీలో 27వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సర్వేపల్లి నియోజక వర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని పొదలకూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి గురువారం ఒకప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సర్వేపల్లి లోని నిరుద్యోగ యువత కోసం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి 30కి పైగా కంపెనీలతో మాట్లాడి జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 2000 మందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు వివరించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్, ఎంబీఏ, ఫార్మసి కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. జాబ్ మేళాలో పాల్గొనే యువత ఈ ఫొటోలో ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిగాని లేదా ఈలింక్ ద్వారా గాని (https://naipunyam.ap.gov.in/user-registration) రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేదుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రగతి చారిటీస్ విద్యా సంస్థలో వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి అధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారితో ముచ్చటించారు. అనంతరం పిల్లలకు అన్నదానం చేశారు.

## మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాల అలవాటు భవిష్యత్తునునాశనం చేస్తుందని మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని ఎస్ఐ నాగార్జున్ రెడ్డి, ఎస్ఐ హరిబాబు అన్నారు. జాతీయ మాదకద్రవ్యాలు దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండలం కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సాయిబాబా గుడి వరకు ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే, కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతిఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, పోలీస్ శాఖ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితం అంధకారం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని డ్రగ్స్ గంజాయి వంటి వాటికి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విశ్రాంత డిఎం అండ్ హెచ్ఓకె మాశిలామణి పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక వైద్యశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో యువత భాద కలిగినప్పుడు మత్తు పదార్థాలకు అలవాటు పడి దానిని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయాలన్నారు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. ప్రభుత్వాలు మాదకద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతం రాష్ట్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నాయన్నారు విద్యాసంస్థల అధ్యాపకులు గ్రామాల నాయకులు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు బానిసలు అయితే ఆరోగ్యం చెడిపోవడంతో పాటు ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతాయని కనుక హానికర పదార్థాలకు దూరంగా ఉండాలని సమాజాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ ల్యాబ్ అధినేత సురేష్ వెంకటేష్ డాక్టర్ ప్రశాంత్ పిఆర్ఓ హెక్షీబా మల్లికార్జున కీర్తన శాలిని దీన శాంతి విజయ్ సుజిత్ తదితరులు ఉన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గంలోని యువతకు సువర్ణావకాశం

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 30వ తేదీన మెగా జాబ్ మేళా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకులకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సువర్ణ అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈనెల 30వ తేదీ సోమవారం ఉదయం 9గంటల నుండి వింజమూరు పంచాయితీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామ సమీపంలో ఉన్న తెలుగుదేశం ప్రధాన ప్రాంతీయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పలు కంపెనీల వారి మేనేజర్లతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన యువకులు https://naipunyam.ap.gov.in/user registration వెబ్ సైట్ లింక్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ చక్కని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా నియోజకవర్గంలోని కూటమి నేతలు యువతి యువకులకు అవగాహన కల్పించి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. పదో తరగతి పైబడి చదివిన వారందరికీ ఉద్యోగ అవకాశాలు కలవు.. వయసు 18 నుండి 39 సంవత్సరాల కలిగిన వారందరికీ చక్కని అవకాశం.. కనుక ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు.

# తాటికొండ రామమూర్తి 4వ వర్ధంతి



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** సాయిపేట మాజీ సర్పంచ్, భీమవరప్పాడు మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, నెల్లూరు జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యులు, ఐఎన్సీ కొండాపురం మండలం మాజీ కన్వీనర్ స్వర్గీయ శ్రీ తాటికొండ రామమూర్తి వర్ధంతి సందర్భంగా వారి కుమారులు లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్, సాయిపేట సాగు నీటి సంఘం అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్ సాయిపేటలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, రామమూర్తి కుటుంబసభ్యులు, అభిమానులు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సాయిపేటలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు, పుస్తకాలు అందజేసారు. నేకునంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్సు అందజేసారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ముడిగండ్ల మాలకొండ రెడ్డి మట్లాడుతూ.. రామమూర్తి గ్రామ సర్పంచ్‌గా, భీమవరప్పాడు పీఏసీఎస్ అధ్యక్షులుగా, నామినేటెడ్ పోస్టైనా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా, మాగుంట పార్వతమ్మ ఎమ్మెల్యేగా వున్న సమయంలో కొండాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా సాయిపేట పంచాయితీ ప్రజలకు యనలేని సేవలందించారని కొనియాడారు. రామమూర్తి రాజకీయనాయకులకు ఆదర్శప్రాయులని అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం చేయటం అభినందనీయం అని తాటికొండ రామమూర్తి కుమారులు లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నవీన్‌ని సాయిపేట సాగు నీటి సంఘం అధ్యక్షులు ప్రవీణ్ ని కొనియాడారు. నవీన్ లైఫ్ లైన్ ఫౌండేషన్ స్థాపించింది నవీన్ రక్తదానం చేయడమే కాకుండా లైఫ్ లైన్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవాకార్యక్రమాలు చేయటం అభినందనీయం అన్నారు. నేకునంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యులు విడవలపాటి వెంకటరమణ మాట్లాడుతూ.. తాటికొండ రామమూర్తి తనకి సుపరిచితులని అన్నారు. రామమూర్తికి ఎంతో మంచి పేరు ఉందని, ఆయన మరణానంతరం ఆయన కుమారులు రామమూర్తి జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. నవీన్ లైఫ్ లైన్ ఫౌండేషన్ ద్వారా నాలుగు రాష్ట్రాలలో అత్యవసర సమయంలో రక్తం అవసరమైనవారికి రక్తం అందజేస్తూ అనేక ప్రాణాలను కాపాడుతున్నారని నవీన్ అందరు ఆదర్శంగా తీయాలని విద్యార్థులకు చెప్పారు. ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్‌రావు మాట్లాడుతూ.. సమాజంలో మనం వున్నప్పుడు పరుగువారికి ఎంతోకొంత సహాయం చేయాలని అన్నారు. ఆ పేరును రామమూర్తి నాయుడు సార్ధకం చేసుకున్నారు. కుమారులు నవీన్, ప్రవీణ్ రామమూర్తి వర్ధంతి సందర్భంగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పలకలు, పుస్తకాలు అందజేయడం అభినందనీయం అని అన్నారు. ఉపాధ్యాయులు వెంకట్రావు మాట్లాడుతూ.. తాటికొండ వెంకటసుబ్బనాయుడు కుటుంబం సాయిపేటలో పెద్ద కుటుంబం వారు అనేక సేవాకార్యక్రమాలు చేసి ఎన్నో ఎకరాల పొలాలని పోగొట్టుకున్నారు. తాటికొండ రామమూర్తి సాయిపేట ప్రజలకు ఎనలేని సేవలందించారని వారి బాటలోనే అయన కుమారులు నవీన్, ప్రవీణ్ తమకు తోచిన సహాయం చేస్తున్నారని అన్నారు. రామమూర్తి వర్ధంతి సందర్భంగా సేవాకార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. తాటికొండ రామమూర్తి కుమారుడు తాటికొండ నవీన్ మట్లాడుతూ.. తన తండ్రి స్ఫూర్తితో లైఫ్ లైన్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. జయంతి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సాయిపేట పరిసర ప్రాంతాలలో ఏధూక సేవాకార్యక్రమం చేస్తున్నామని, ఇవి ఎలాగే కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేకునంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సులోచన, సాయిపేట ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, తాటికొండ రామమూర్తి కుమారులు నవీన్, ప్రవీణ్, పొడపాటి సుబ్బారావు, గొర్రెపాటి ఆధయ్య, పొడపాటి మాల్యాద్రి, తాటికొండ రామమూర్తి అభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదల అన్నదాన కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో సుమారు 40 సంవత్సరాలు పనిచేసే విశేష సేవలు అందించిన ఆర్యవైశ్య ప్రముఖులు నాగేశ్వరరావు ఉత్తర క్రియల సందర్భంగా గురువారం కావలి పట్టణంలో వారి అన్న కుమారులు పోలిటి గుప్త రవి, స్నేహితులైన నేరెళ్ల గురు ప్రసాద్, సాయి మనోజ్, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, వేలూరు జయచంద్ర నాయుడు, పచ్చి పులుసు వెంకన్న, కల్లి శ్రీహరి రెడ్డి, కొలువకూరి సుగుణ కుమార్ రెడ్డి వారు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపకులు సురేంద్ర ఆధ్వర్యంలో పేదలందరికీ అన్నదానంతోపాటు వారికి ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలేటి నాగేశ్వరరావు స్నేహితులు మాట్లాడుతూ.. ఓలేటి నాగేశ్వరరావు తమతో ఎప్పుడు సన్నిహితంగా ఉండేవారని తమ కుటుంబ సభ్యులుగా మమ్మల్ని భావించే వారిని ఎప్పుడూ చిరునవ్వుతో పలకరిస్తూ, అందరిని నవ్విస్తూ ఉండేవారని ప్రతి ఒక్కరికి ఆప్యాయత కలిగి ఉండేవారని ఏ సమస్య వచ్చినా నేనున్నాను అని భరోసా కల్పించే వారిని, వారి అకాల మరణం తమకు ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఆటో బోల్తా.. పలువురికి స్వల్ప గాయాలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని కలిచేడు పంచాయతీ పరిధిలో మసీదు సమీపాన ఆటో అదుపుతప్పి తుములోకి బోల్తా పడింది. క్షతగాత్రులు తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురికి చిన్నపాటి దెబ్బలు తగిలాయి. వివరాల్లోనికి వెళ్ళగా సైదాపురం మండలంలోని అనంతమడుగు గ్రామస్థులు కూలి పనికి అనంతమడుగు నుండి పొదలకూరు మండలం కొనగలూరు మైనింగ్ పనులకు 15 తరచూ వెళుతూ ఉంటారు. అయితే గురువారం పనుల కొరకు వెళుతుండగా ఆటో అదుపుతప్పి బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను పొదలకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం.

## ఫ్లోరోసిస్ పై అవగాహన కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని పాతూరు ప్రభుత్వ పాఠశాల బీసీ కాలనీ కొత్తూరు పాఠశాలల్లో గురువారం ఫ్లోరోసిస్ పై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ సిహెచ్ దివ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్లోరోసిస్ వ్యాధులపై వచ్చే సమస్యలపై విద్యార్థుల పంటి సమస్యలను అర్థంచేసుకొని వాటి నివారణ, నిర్మూలనపై వారికి అర్థమయ్యే విధంగా వివరించారు. వైద్యపరంగా సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం 180 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు విద్యార్థులలో దాదాపు అత్యధిక మంది విద్యార్థులకు ఫ్లోరోసిస్ అధికంగా ఉన్నట్లు గమనించారు వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాకలికొండ సిహెచ్ఓ సక్కుబాయి, హెల్త్ సూపర్వైజర్ వెంకటరెడ్డి, వెంకటసుబ్బయ్య, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, ఆయా, పాఠశాలల ఉపాధ్యాయులు జే.వెంకటేశ్వర రావు, పి.కొండారెడ్డి, షఫీ అహ్మద్, వెంకటేశ్వర్లు, చంద్రన్, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# ఉత్తర క్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ట్రంకు రోడ్లో ఉన్న దొడ్ల మనోహర్‌రెడ్డి కళ్యాణమండపంలో సీనియర్ పాత్రికేయులు పోలేటి నాగేశ్వరరావు ఉత్తర క్రియల్లో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పాల్గొన్నారు. మొదటిగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులనీ వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ బీద మాట్లాడుతూ.. పోలేటి నాగేశ్వరరావు 40 సంవత్సరాల పాత్రికేయుల వృత్తిలో ఉండి జర్నలిజంలో నిజాయితీగా నిర్భయంగా సేవలు అందించారని ఆయన మృతి అందర్నీ దిగ్భ్రాంతికి గురిచేసిందని, సమాజ పరంగాను వ్యక్తిగతంగాను నాకు తీరనిలోటని తెలిపారు. రాజకీయాల్లో తొలి నుండి నాకు అనేక సలహాలు సూచనలు ఇచ్చేవారని నా పట్ల ప్రత్యేక అభిమానం చూపే వాళ్ళని 2004-09 తర్వాత మరియు 2019- 2024 ఎవరిలో నేను తెలుగుదేశం పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఓలేటి నాగేశ్వరావు ఎంతో అండగా ఉండేవారని తెలిపారు. వారితో నాకున్న భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా ఎప్పుడూ నాకు ఎన్నోదండగా నిలిచేవారని నా అభివృద్ధిని కాంక్షించే వారిని తెలిపారు. అలాగే 2019-24 కాలంలో కాబోయేలో జరిగిన అవినీతి అరాచకాల వెలికి తీసి ప్రజలను చైతన్యపరిచి ఇచ్చారు. జర్నలిస్టు క్లబ్ ఏర్పాటు చేసి ముందుకు సాగారన్నారు కావలిలో జరిగిన అరాచకాలు, అన్యాయాలను ఎండగట్టారు. వీరికి కోటేశ్వరరావు కూడా తోడుగా ఉన్నారని, కావలి పట్టణంలో జర్నలిస్టులపై కూడా బరితెగించి దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేశారు. కుటుంబం పై కూడా దాడి చేసిన వారు ఎక్కడ అధైర్య పడక ముందుకు సాగారని ఒలేటి నాగేశ్వరావు కుటుంబానికి అండగా టిడిపి ఉంటుందని వ్యక్తిగతంగా వారి కుటుంబానికి ఏ సహకారం అవసరమైన అందించడానికి నేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

# బుచ్చిలో మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో ప్రపంచ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ సంతోష్ రెడ్డి, కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం ద్వారా కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. గంజాయి పొగ జీవితానికి సెగ.. డ్రగ్స్ వద్దు స్కిల్స్ వద్దు అంటూ నినాదాలు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం ద్వారా కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. మత్తు పదార్థాలు తీసుకున్న విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనాఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. యువత ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు.

# మాదకద్రవ్యాల రహిత కావలిగా తీర్చిదిద్దుదాం : కావలి ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాల రహిత కావలిగా తీర్చిదిద్దుదామని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుండి పెండెం సెంటర్ వరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్, పోలీస్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేక నినాదాలు చేస్తూ ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి పెండెం వారి వీధి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ,గత వైసిపి పభుత్వంలో కావలి నియోజకవర్గంలో గంజాయి వనం పెంచి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి సొమ్ము చేసుకున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే గంజాయి నిర్మూలించామని కావలిని మాదకద్రవ్యాల రహిత కావలిగా నిర్మించుకునేందుకు యువత నడుము బిగించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో సన్నీ వంశీ కృష్ణ, డిఎస్పీ శ్రీధర్, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై ధ్వజమెత్తిన ఎంపీపీ

**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల సమావేశానికి డుమ్మా కొడుతున్న అధికారుల తీరుపై జలదంకి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జి.వెంకటరమణయ్య ధ్వజమెత్తారు. మండల ప్రగతిపై సమీక్ష నిర్వహిస్తుంటే మండల అధికారుల గైర్హాజర్‌పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కనీసం మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి హాజరై,ఆయా శాఖల పరిధిలో జరిగే అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు ప్రజాప్రతినిధులకు చెప్పాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. అన్ని శాఖల అధికారులతో సమీక్ష వాడీ వేడిగా సాగింది. విద్యాశాఖ అధికారులు పాఠశాలలను సందర్శించి, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరేందుకు సహకరించాలని, సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిదులను కోరగా, ముందు టీచర్ల పిలకాయలు ప్రభుత్వ పాఠశాలలో చేరితే బాగుంటుందని ఓ అధికారి ఉపాధ్యాయుల తీరుపై ప్రశ్నలు సంధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య, వైస్ ఎంపీపీ, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## అగ్నికులక్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా అగ్నికులక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో అగ్నికులక్షత్రియ, వన్నియకుల క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జూన్ నెల 29వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు నెల్లూరు మూలపేటలోని శ్రీ వీరశైవ కళ్యాణ మండపంలో నిర్వహించుచున్నారని అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 2025వ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మార్కులలో ప్రథమ స్థానం సాధించిన వారికి, నీట్ ర్యాంకర్లకు పురస్కారాలు బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కుల ప్రముఖులు ప్రొఫెసర్ ఎం.రామకృష్ణ, నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వెంకట్రావు, సీనియర్ అడ్వకేట్ చిత్తాతూరు వెంకటకృష్ణ, నెల్లూరు నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచి అరవింద, ఏపీ జెన్కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం చిన్న కుమార్, విశ్రాంత దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఆరంభాకం వేణుగోపాల్, డాక్టర్ సాదా శ్రీలక్ష్మి, ఏలూరు వెంకట సుమంత్ కుమార్, బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇంజనీర్ పాకం రవితేజ, పూజారి హరిత సంఘ నాయకులపై కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలియజేశారు. విద్యార్థులు తమ వివరాలను ఈనెల 28వ తేదీలోగా మొబైల్ నెంబర్లు 8985637954, 9440187261, 924642315కు కాల్ చేసి నమోదు చేసుకోవాల శివశంకర్ తెలిపారు.

# మండల సమాఖ్య సమావేశం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల సమాఖ్య సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సంఘమిత్ర అధ్యక్షురాలు హరిత కార్యదర్శి మహేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏపిఎం బి.సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా 24 సంఘ బంధ అధ్యక్ష కార్యదర్శులు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో ఇప్పటికే మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు పొదుపు రుణాలు ఉన్నతి రుణాలు స్త్రీ నిధి రుణాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వివో ఏ అర్హత కలిగిన సంఘాలకు సకాలంలో రుణాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. రుణాలు పొందిన సంఘాల ద్వారా కూడా సకాలంలో చెల్లింపులు చేసే విధంగా చూడాలన్నారు. మండల సమాఖ్య బలోపేతం అయితే మహిళా సంఘాలే ఆర్థిక వనరులుగా మారతారన్నారు. ప్రతి మహిళ సంఘ నాయకురాలు మార్గదర్శకంగా నిలిచి సభ్యుల్లో చైతన్యం నింపి వారి ఆర్థిక పరిపుష్టికి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ మేనేజర్ ఆనందరావు ఫీల్డ్ అధికారి నసీమా ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ షబ్బీర్ సీసీలు సుశీల లక్ష్మీకుమారి సునీత విజయమ్మ ఆదిలక్ష్మి మండల సమాఖ్య అధ్యక్షురాలు సువార్త కార్యాలయ సిబ్బంది సువార్తమ్మ శీలావతి ఇతర సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఊస మాల్యాద్రి సతీమణిని పరామర్శించిన బొల్లినేని వెంకట రామారావు



**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు గురువారం కలిగిరి పట్నంలో నివసిస్తున్న టీడీపీ సీనియర్ నేత ఊస మాల్యాద్రి నివాసానికి వెళ్లారు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న మాల్యాద్రి సతీమణిని ఆయన పరామర్శించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన బొల్లినేని వెంకట రామారావు గారు కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండమని ప్రోత్సహించారు. ఈ సందర్శనలో ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపనే ధ్యేయం : ఎస్ఐ హనీఫ్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని పొదలకూరు ఎస్సై షేక్ హనీఫ్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ కళాశాల నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనీఫ్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు సేవించడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, కళాశాల అధ్యాపకుడు పచ్చిపాల పెంచలయ్య, స్థానిక సీహెచ్‌సీ వైద్యులు శివకృష్ణ, నస్మా, ఎక్సైజ్ ఎస్ఐ అంజయ్య పోలీస్ సిబ్బంది ఇస్మాయిల్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలోనే అంతం చేయండి.. ఆనంద జీవితాన్ని పొందండి

- మత్తుతో జీవితం చిత్తు.. నివారించడమే మార్గం..
- మద్యం, మాదక ద్రవ్యాల వైపు నుండి యువతను కాపాడుదాం..

నవభారత నిర్మాణం సాధిద్దాం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఆదిలోనే మద్యం మాదక ద్రవ్యాలను అంత మొందించి ఆనంద జీవితాన్ని పొందాలని, మత్తుతో యువత చిత్తు అవుతుందని, దీనిని నివారించడమే సరైన మార్గమని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎమ్మెల్యే ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు దూరమవ్వండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి, మద్యం మాదక ద్రవ్యాల నుండి యువతను కాపా డుకొని నవ భారత నిర్మాణాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడుతుందన్నారు. ఈగల్, గంజాయిపై యుద్ధం చేస్తుందన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రతిష్ట చర్యలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దీనికోసం మంత్రులతో ప్రత్యేక కమిటీని నియమించింది అన్నారు. డ్రోన్లు, శాటి లైట్లు, జిపిఎస్ ట్రాకింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీతో ఏఐ అధారిక సీసీటీవీల ద్వారా గంజాయి నియంత్రణకు నిఘానేత్రంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాల వల్ల గత ప్రభుత్వంలో ఉన్న 1100 ఎకరాల సాగు వంద ఎకరాలకు లోపు కంటే తక్కువగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. దానిని అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు గంజాయితో నిరంతరం యుద్ధం చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో 1745 మంది యువత మత్తులో ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తెనాలిలో యువత గంజాయికి బానిసలుగా మారి పోలీసులపై దాడికి పాల్పడ్డారన్నారు. వారిని జగన్మోహన్ రెడ్డి పరామర్శించడం మరింత నీచమైన రాజకీయ సంస్కృతి అని తెలిపారు. అలాంటి పరిస్థితుల నుండి రాష్ట్రాన్ని యువత భవిష్యత్తును, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా చేసేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు.

# లే అవుట్లు, నూతన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి




## కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో లేఔట్ల ఏర్పాటు, నూతన భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరి అని కమిషనర్ వైఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూలాపేట, ఖుద్దూస్ నగర్, సవరాల వీధి, మినీ బైపాస్, ఏ.ఎమ్.ఆర్ లేఅవుట్ పరిసర ప్రాంతాలలో కమిషనర్ గురువారం పర్యటించారు. డివిజన్ పరిధిలోని వివిధ భవనాలకు ఉన్న అనుమతులు, నిర్మాణ పరిధిని కమిషనర్ కొలతలు వేయించి పోల్చి చూశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సచివాలయాల పరిధిలోని అన్ని నిర్మాణాలు అనుమతుల మేరకే నిర్మించుకునేలా పర్యవేక్షించాలని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. అనధికార కట్టడాలు, అనుమతులు అతిక్రమించిన భవనాలకు నోటీసులు జారీ చేసి ఛార్జ్ షీటులు దాఖలు చేయాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకునేలా యజమానులను హెచ్చరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన : సీఐ, ఎస్ఐలు




**కావలి, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం కావలి నియోజకవర్గం పుట్టూరు మండల స్కూల్లోని విద్యార్థిని విద్యార్థులతో కలిసి మెరైన్ సీఐ ప్రసాద్, ఎస్ఐ జానకిరామి రెడ్డి, ఏఎస్ఐలు పాల్గొని మారకద్రవ్యాల వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం మరైన్ సిఐ. ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటిని వాడడం వలన ఆరోగ్యం ఇస్తుందని దాని ద్వారా వచ్చే అనేకమైన దుర వ్యసనాల వలన వారి భవిష్యత్తు పాడవుతుందని నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ దూరం కాకుండా మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు తెలిపారు. చదువుకున్న పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురచ్చేందుకు కృషి చేయాలని వారు తెలిపారు. అంతేకాకుండా మారకద్రవ్యాల వలన కలిగే అతి ప్రమాదకరమైన విషయాలను క్షుణ్ణంగా వివరించారు. వాటి వలన వచ్చు అపాయాలను గురించి కూడా తెలియజేశారు. విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

## ఎమ్మెల్యే కావ్యను కలిసిన రూరల్ ఎస్ఐలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ సర్కిల్ పరిధిలోని బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎన్.ప్రభాకర్, అల్లూరు పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు రెడ్డి, దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్, సీఐ పాపారావు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## శ్రీ కృష్ణ ధర్మరాజస్వామి బ్రహ్మోత్సవాల ధ్వజారోహణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ కృష్ణ ధర్మరాజస్వామి వారి బ్రహ్మోత్సవాల ధ్వజారోహణ గురువారం ఉదయం ఘనంగా నిర్వించారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణా ధికారి జానకమ్మ ఆధ్వర్యంలో ఉభయకర్తలు ఆరంబాకం కృష్ణసింహ, సోదరులు, ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషముగా తరలివచ్చారు. రాత్రి చప్పర ఉత్సవం, తీర్థవాది కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించినారు. ఈ ఉత్సవాలకు ఆలయంను విద్యుత్ దీపకాంతులతో సుందరంగా అలంకరించారు.

## వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ యువజన విభాగం నాయకులు పర్వత రెడ్డి లోకేష్ రెడ్డి, చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం నెల్లూరు వీఆర్‌సీ సెంటర్‌లో ప్రసిద్ధిగాంచిన వినాయక ఆలయంలో వైసీపీ యువజన విభాగం నాయకులు పర్వత రెడ్డి లోకేష్ రెడ్డి, చంద్రారెడ్డి 108 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# టీడీపీ నూతన ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా, ఇతర బాధ్యులుగా పదవులు చేపట్టేనాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పార్టీపటిష్టతకు, ప్రజాసమస్యల పరిష్కారానికి తమవంతుగా శ్రద్ధగా కృషిచేయాలని టిడిపి ఆత్మకూరు పట్టణ పరిశీలకులు జాఫర్‌షరీఫ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డిలు కోరారు. టిడిపి సంస్థాగతంలో భాగంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డిల ఆదేశాలు, సూచనలతో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1, 2, 6, 12, 13 వార్డుల నూతన కార్యవర్గాలను జాఫర్‌షరీఫ్, చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1వవార్డు టిడిపి అధ్యక్షుడుగా కోయి నరేష్, 2వవార్డు అధ్యక్షుడుగా దగ్గుమాటి శివకోటారెడ్డి, 6వవార్డు అధ్యక్షుడుగా దోర్నాదుల సురేష్‌బాబు, 12వవార్డు అధ్యక్షురాలుగా గౌరిపర్తి నాగభూషణమ్మ, 13వవార్డు అధ్యక్షుడుగా బొగ్గవరపు శ్రీకాంత్ నారాయణలు ఎన్నికయ్యారు. ఇతర కార్యవర్గాలను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారందరికి ధ్రువీకరణపత్రాలను పరిశీలకులు అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్‌షరీఫ్, చంద్రారెడ్డిలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన వారంతా పార్టీ పటిష్టానికి, బలోపేతానికి శ్రద్ధగా కృషిచేయాలని, తెలుగుదేశం పాలనలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, ప్రజాసమస్యలపట్ల స్పందించి సంబంధిత అధికారులద్వారా లేదా, పట్టణ నాయకులుద్వారా పరిష్కరించాలని వారు సూచించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనూహ్యంగా అభివృద్ధికి నిధులు సాధిస్తున్నారని, ఆ కార్యక్రమాలను కూడా టిడిపి బాధ్యులు పరిశీలించాలని, సంక్షేమకార్యక్రమాలను పర్యవేక్షించాలని జాఫర్‌షరీఫ్, చంద్రారెడ్డిలు కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర నాయకురాలు పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుదేశం నాయకుడు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ సాగర్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో మానవజీవితం చిన్నాభిన్నం : డీఎస్పీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాలను వాడితే మానవజీవితాలు చిన్నభిన్నం అవుతాయమని, అలవాటు చేసుకున్నవారికి అనేక అనర్థాలు కలుగుతాయని ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధకదినోత్సవం సందర్భంగా వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో ప్రజలకు అవగాహన కల్గించేలా పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుండి ఎల్‌ఆర్‌పల్లి, సోమశిలరోడ్డుసెంటర్, బిఎస్‌ఆర్‌సెంటర్, జె.ఆర్‌పేటల మీదుగా మున్సిపల్ బస్టాండువరకు బ్యానర్లు, ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వేణుగోపాల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా అందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో ఎవరుకూడా మత్తుపధార్తాలకు అలవాటు పడరాదని, వాటివలన కలిగెడి నష్టాలు గురించి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక సీఐ జి.గంగాధర్, ఆత్మకూరు ఎస్ఐ షేక్ జిలానీ, ఏఎస్‌పేట, చేజర్ల ఎస్ఐలు, ఎక్సైజ్ సిఐ, అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, తెలుగుయువత జిల్లా నాయకుడు పిడికిటి వెంకటేవ్వర్లునాయుడు, స్రైడ్ స్వచ్ఛందసంస్థ అధ్యక్షుడు వాగాల శ్రీహరి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశాకార్యకర్తలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బస్టాండు వద్ద మానవహారం కూడా నిర్వహించారు.

# సామాజికస్పృహ కలిగిన ఉపాధ్యాయుడు రవీంద్ర



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విధులపట్ల అత్యంత అంకితభావం, చిత్తశుద్ధి, సామాజికస్పృహ కలిగిన ఆత్మకూరు మండలం వెన్నవాడల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్రకుమార్ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషి అమోఘం, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆదర్శం అని ఆగ్రామస్థులు కొనియాడుతూ ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు. ప్రభుత్వం ఎన్ని ఉచితపథకాలను పాఠశాలల్లో విద్యార్థులకోసం అమలుచేస్తున్నా ఎక్కువమంది బిడ్డలను వారి తల్లిదండ్రులు ప్రవేటు పాఠశాలల్లో చేర్చుతున్న రోజులు కాగా రవీంద్రకుమార్ తన బోధనతోనే కాకుండా తన పట్టుదల,కృషితో ఆగ్రామంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్న సంకల్పంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. తాను పనిచేసే ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ప్రయోజనాలను వివరిస్తూ ప్రవేటు పాఠశాలలకు ధీటుగా కరపత్రాలను స్వయంగా రూపొందించి ముద్రించి ఇంటింటా పంపిణి చేశారు. బడిఈడు చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. అక్కడి వసతులను వివరించారు. ఇప్పటికే ఆయన ఆ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన. నాణ్యమైన బోధనగావించి ఆ విద్యార్థులు ఒకానొక సందర్భంగా వెల్లడించిన పాఠ్యాంశాలు, సాధారణ అంశాలను వెల్లడించగా అక్కడికి వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు అవాక్కయ్యారు. విజ్ఞానంతోపాటు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక అంశాల్లోకూడా వారిని బాగా తర్ఫీదుచేశారు. ఇంతటి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు రవీంద్రకుమార్ కృషి అనితరసాధ్యమని కొనియాడారు. విద్యార్థులను ఆవిధంగా తీర్చిదిద్దుతున్న విషయం గ్రామస్థులకు తెలుసు, అయినా తనవంతుగా బిడ్డలను తమ పాఠశాలలోనే చేర్చాలని, ప్రవేటువైపు చూడరాదన్న సంకల్పంతో కరపత్రాలతో, ప్రయోజనాంశాలతో తల్లిదండ్రులను ఒప్పించి బిడ్డలను ఇదే పాఠశాలలో చేర్పించేందుకు ఆయన పట్టుదలగా కృషిచేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషి ఎందరెందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా బోధన, మధ్యాహ్న భోజనం, దుస్తులు, స్కూల్‌బ్యాగులు లబిస్తాయని, హ్యాండ్‌రైటింగ్, స్పోకెన్‌ఇంగ్లీష్, నవోదయకోచింగ్ తదితరాల్లో కూడా శిక్షన ఇచ్చి బిడ్డలను తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు చెబుతుండగా వారంతా ఆకర్షితులవుతున్నారు. ప్రవేటు స్కూళ్ళకు ధీటుగా రవీంద్రకుమార్ చేస్తున్న కృషి, ఆయన చేస్తున్నది ప్రభుత్వ విద్యావిప్లవంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితి సర్వత్రా కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతాయని కూడా వ్యాఖ్యానిస్తున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కన్నబాబు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి చెందిన ఇటీవల మృతిచెందిన ఇరువురి కుటుంబాలను గురువారం రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు గూటూరు మురళీకన్నబాబు పరామర్శించారు. పేరారెడ్డిపల్లిలో ఇటీవల మృతిచెందిన ఆత్మకూరు సాగునీటిసంఘ చైర్మెన్ మాదాల మస్తాన్‌నాయుడు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలో టిడిపి నాయకురాలు చంద్రపాటి మంగమ్మ భర్త పెంచలయ్య ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని కూడా కన్నబాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు, సర్వేపల్లి పరిశీలకుడు దావా పెంచలరావు, జిల్లా తెలుగుదేశం నాయకుడు చంద్రా వెంకటసుబ్బానాయుడు, చెరుకూరు తిరుపతినాయుడు, నరేష్, రజని తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరిమ్మ దేవస్థానానికి 20వేల విరాళం



**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు గురువారం కలిగిరి మండలంలోని కలిగిరి పట్నాన్ని సందర్శించారు. కలిగిరిమ్మ దేవస్థానంలో నిర్వహించబడుతున్న ఉత్సవాల సందర్భంగా దేవస్థానం కమిటీకి రూ.20వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట పాల్గొన్నారు. ఉత్సవాలను శోభాయమానంగా నిర్వహించుకోవడంలో ఈ విరాళం ఉపయోగపడుతుందని దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు ఆయన సత్సంకల్పానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీడీ ఆవిష్కరణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగర యువజన విభాగం నాయకులు ఆధ్వర్యంలో గురువారం పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై మా అధిపతి.. మా దళపతి చంద్రశేఖరుడు అనేపాటకు సంబంధించి సీడీను పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. మద్రాస్ బస్టాండ్ వద్ద 300 మందికి ద్రాక్ష జ్యూస్ పంపిణి చేశారు.

## పశువులకు, జీవాలకు వ్యాక్షిన్లు




**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలం లోని బ్రాహ్మణక్రాక, జలదంకి, చింతలపాలెం వెటర్నరీ హాస్పిటల్ పరిధిలో గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వ్యాక్సిన్‌లు వేస్తున్నట్లు చింతలపాలెం వెటర్నరీ డాక్టర్ మునికుమారి తెలిపారు. గురువారం జరిగిన మండల సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతు సేవా కేంద్రాలలో వెటర్నరీ అసిస్టెంట్‌లు అందుబాటులో ఉంటారని, పాడి రైతులు, మూగజీవాలను పెంచే రైతులు వెటర్నరీ అసిస్టెంట్‌ల సేవలను వినియోగించుకోవాలన్నారు. నట్టల నివారణ కార్యక్రమం చింతలపాలెం వెటర్నరీ హాస్పిటల్ పరిధిలో ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.

## బెంచీలు ఏర్పాటు : టీడీపీ నాయకులు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీ చెందిన టీడీపీ నాయకుడు ఇందూపూర్ రామ్మోహన్ రెడ్డి బిట్రగుంట రైల్వే క్రీడా మైదానం నందు కోరుపల్లి పంచాయతీ నందు ఇందుకూరు ధనుంజయ రెడ్డి జ్ఞాపకార్థం సందర్భంగా 12 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మహమ్మద్ రఫీకి నివాళి : ఎమ్మెల్యే కావ్య



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే వెంకట క్రిష్ణారెడ్డి గురువారం దగదర్తి మండలం యలమంచిపాడు గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు, దగదర్తి మండలం ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు, రిపోర్టర్ మహమ్మద్ రఫీ భౌతిక ఖాయాన్ని దర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మహమ్మద్ రఫీ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తమ్ముడు రవికుమార్ చౌదరి ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.